ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం

- 'సీమ' హృదయాల్ని గాయపరిస్తే తిరుగుబాటు తథ్యం : ఎంఎ గఫూర్
- ముగిసిన సిపిఎం కడప జిల్లా 12వ మహాసభ

మహాసభలో మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రజా ఉద్యమాల ద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని సీతారాం ఏచూరి ప్రాంగణం (అజ్మత్ ఫంక్షన్ హాలు)లో రెండు రోజులుగా జరిగిన సిపిఎం కడప జిల్లా 12వ మహాసభ ఆదివారంతో ముగిసింది. గడిచిన మూడేళ్లలో చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. అనంతరం పలు అంశాలపై తీర్మానాలు చేశారు. రైతాంగ, సాగునీటి, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలని మహాసభలో నిర్ణయించారు. బిజెపి పాలనలో ప్రజలను కులమతాల పేరుతో విభజించి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయని, అప్రమత్తంగా ఉండాలని గఫూర్ హెచ్చరించారు. రాష్ట్రంలోనూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని విద్వేష బీజాలు నాటే ప్రయత్నం సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కుల, మతాల పేరుతో సాగుతున్న విభజన రాజకీయాలను తిప్పికొట్టి, కులమతాలకు అతీతంగా దేశాన్ని ఏకం చేయాలన్నారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో మీనమేషాలు లెక్కిస్తోందన్నారు. ట్రూ అప్, ఇతర పేర్లతో విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచిందన్నారు. రాయలసీమ డిక్లరేషన్, రాజధాని అమరావతి, పోలవరం జపాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయలసీమను విస్మరిస్తున్నాయని, సీమ హృదయాలను గాయపరిస్తే సహించబోరని, తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. గోదావరి-బనకచర్ల అనుసంధానం పేరుతో ఆకాశంలో మేడలు కట్టే పద్ధతులు సాగబోవని హెచ్చరించారు. ముందు సీమ పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రత్యర్థుల మీద విచారణలు చేపట్టడం కాదని, పేదల అనుభవంలోని భూములకు, ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత మూడేళ్లలో సిపిఎం అనేక ఆందోళనా కార్యక్రమాలు చేపట్టిందని, రాబోయే మూడేళ్లలో మరిన్ని పోరాటాలను, ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని దిశానిర్దేశం చేశారు. మహాసభలో సిపిఎం సీనియర్ నాయకులు ఐఎన్ సుబ్బమ్మను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. 39 ఏళ్లపాటు ఆమె పార్టీకి చేసిన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలి

- సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా మహాసభలో వి శ్రీనివాసరావు పిలుపు

మహాసభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు.

ప్రజాశక్తి- తిరువూరు (ఎన్‌టిఆర్ జిల్లా)

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సానుకూల పరిస్థితులను అందిపుచ్చుకొని ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. తిరువూరులో మూడు రోజుల పాటు జరిగిన సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా 25వ మహాసభలో చివరి రోజు ఆదివారం ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రజలతో ఉన్న సంబంధాలను రాజకీయ సంబంధాలుగా మలుచుకుని ప్రజా పునాదిని పటిష్టం చేసుకోవాలని సూచించారు. 1990వ దశకంలో పెట్టుబడిదారీ వ్యవస్థ పైచేయి సాధించి సోషలిస్టు వ్యవస్థను ఆత్మరక్షణలోకి నెట్టి వేసిందన్నారు. అయినా, పార్టీ ఆ ఒడిదుడుకులను తట్టుకొని నిలబడిందని గుర్తు చేశారు. ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థ బలహీన పడుతోందన్నారు. ఉత్పత్తి రంగం పూర్తిగా దెబ్బతింటోందని, పరిశ్రమలు మూతపడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోకి పెట్టుబడులు రావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాలు ఉధృతం అవుతున్నాయని వివరించారు. కనీస వేతనాల కోసం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళనలు సాగుతున్నాయన్నారు. రాష్ట్రంలోనూ కనీస వేతనాల కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లాలో కిడ్నీ వ్యాధి మరణాలు, విజయవాడలో కృష్ణా నది కరకట్ట రిటైనింగ్ వాల్ నిర్మాణం, చెత్త పన్నుకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలు మంచి ఫలితాలను ఇచ్చాయన్నారు. బుడమేరు, కృష్ణా నది వరద బాధితుల కోసం పార్టీ శ్రేణులు చేపట్టిన సహాయక చర్యలను ప్రశంసించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు ముగింపు ఉపన్యాసం చేస్తూ ఎన్నికల్లో కమ్యూనిస్టులకు ఓట్లు రాలేదు, ఒక్క సీట్లు కూడా రాలేదు, ఇక వీళ్ల పని అయిపోయిందని ప్రచారం చేస్తున్న వారికి జిల్లా మహాసభ సందర్భంగా శుక్రవారం తిరువూరులో నిర్వహించిన భారీ ప్రదర్శనకు స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలు గట్టి బుద్ధి చెప్పి నోరు మూయించారన్నారు. దోపిడీకి గురయ్యే ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కమ్యూనిస్టులు పని చేస్తారని వివరించారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని రైతులు నిరవధికంగా ఢిల్లీలో చేసిన ఆందోళన ఫలితంగా వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన మోడీ ప్రభుత్వం... నేడు ఆ చట్టాలకు పేర్లు మార్చి దొడ్డిదారిన అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందన్నారు.

దీంతో, రైతులు మరోసారి ఉద్యమ బాట పట్టారని తెలిపారు. కార్మికులు, కర్షకులు, నిరుద్యోగులు, మహిళలు ప్రతిఒక్కరూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మహాసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, నాయకులు బిఆర్.తులసీరావు, పిన్నమనేని మురళీకృష్ణ, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ వై.అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యదర్శిగా డివి కృష్ణ



సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా నూతన కమిటీకి 25 మందిని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా డివి కృష్ణ, కార్యదర్శివర్గ సభ్యులుగా దోనేపూడి కాశీనాథ్, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్, పగడాల వీరాంజనేయులు, కోట కల్యాణ్, మేకల నాగేంద్రప్రసాద్, బి.సత్యబాబు, కె.శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు దైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

కిమ్స్ ఆస్పత్రికి రావొద్దు

- అల్లు అర్జున్‌కు పోలీసులు నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సంధ్య థియేటర్ ఘటనలో తీవ్రంగా గాయపడిన చిన్నారి శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రికి రావొద్దని నటుడు అల్లు అర్జున్‌కు పోలీసులు సూచించారు. హైదరాబాద్‌లోని అల్లు అర్జున్ నివాసానికి ఆదివారం రాంగోపాల్‌పేట్ పోలీసులు వెళ్లి ఆయనకు నోటీసులు అందజేశారు. శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు అనుమతి కావాలని అల్లు అర్జున్ దరఖాస్తు చేసుకోగా.. పోలీసులు నిరాకరించారు.

హెచ్‌ఎంపివిపై ఆందోళన వద్దు

- రాష్ట్రంలో నమోదుకాని కేసులు
- ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ పద్మావతి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కొత్త వైరస్ హెచ్‌ఎంపివి (హ్యూమన్ మెటా న్యూమో వైరస్)కు సంబంధించిన కేసులు రాష్ట్రంలో నమోదు కాలేదని ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ పద్మావతి తెలిపారు ఈ వైరస్ కారణంగా ప్రజలెవరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. న్యూమో కుటుంబానికి చెందిన ఈ వైరస్ కరోనా వైరస్ తరహాలోనే ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుందని చెప్పారు. చిన్నపిల్లలు, వృద్ధులు, వ్యాధినిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిపై దీని ప్రభావం ఎక్కువగా ఉంటుందన్నారు. వైరస్ సోకిన వారి దగ్గు, తుమ్ముల వల్ల వెలువడే తుంపర్ల నుంచి వారితో సన్నిహితంగా మెలగడం, కరచాలనం, స్పర్శ వంటి చర్యలతో ఈ వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. వస్తువులపై వైరస్ ఉన్నట్లయితే, తాకిన తరువాత అదే చేతితో నోరు, ముక్కును తాకడంతో వారి శరీరంలోకి వైరస్ వ్యాపిస్తుందని నిపుణులు నిర్ధారించినట్లు వెల్లడించారు. వైరస్ సోకిన అనంతరం వ్యాధి లక్షణాలు 3 నుంచి 10 రోజుల్లోగా బయటపడే అకాశం ఉందన్నారు. హెచ్‌ఎంపివి సోకిన వారికి సాధారణ జలుబు (ఫ్లూ) వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు.

దగ్గు, ముక్కు దిబ్బడ, ముక్కు కారడం, గొంతు నొప్పి, శ్వాస సంబంధిత సమస్యలు కూడా కనిపిస్తాయని తెలిపారు. కొన్నిసార్లు న్యూమోనియా, బ్రాంకైటీస్ (ఆస్తమా) వంటి శ్వాసకోశ సమస్యలకు ఇది దారి తీస్తుందని చెప్పారు. చిన్న పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఈ వైరస్ తీవ్ర అనారోగ్యాన్ని కలిగిస్తుందన్నారు. వైరస్ వ్యాప్తిని నిరోధించడానికి కోవిడ్ సమయంలో పాటించిన తరహాలోనే జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. 20 సెకన్లపాటు సబ్బు నీటితో తరచూ చేతులను శుభ్రం చేసుకోవడం, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోటిని, ముక్కుకు చేతి రుమాలును అడ్డుపెట్టుకోవడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. రద్దీగా ఉండే ప్రదేశాలకు దూరంగా ఉండటం, వాడిన వస్తువులను ఇతరులతో పంచుకోకుండా నిరోధించడంతోపాటు తగినంత పౌష్టికాహారం, మంచినీరు తీసుకోవాలని, తగినంత నిద్ర ఉండాలని సూచించారు. వైరస్ లక్షణాలు కనిపించిన వ్యక్తులు క్వారంటైన్‌లో ఉండటం మంచిదని తెలిపారు. వైరస్ సోకిన వ్యక్తులు లేక లక్షణాలు కనిపిస్తున్న వ్యక్తులు ఇతరులతో కరచాలనం చేయరాదని, ఒకసారి ఉపయోగించిన టవల్స్, రుమాళ్లు వంటి వాటిని మళ్లీ వాడరాదని, చేతులతో తరచూ కళ్లు, ముక్కు, నోటిని తాకరాదని, బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయకూడదని సూచించారు.

వైరస్ లక్షణాలున్న వ్యక్తులు సమీపంలో ఇతరులు ఉండకూడదని తెలిపారు. వైరస్ సోకినట్లు అనుమానం ఉన్నవారు వైద్యుల సలహా మేరకు మందులు వాడాలని, ఎటువంటి సొంత వైద్యం చేసుకోకూడదని సూచించారు. ఇప్పటి వరకూ హెచ్‌ఎంపివికి నిర్దిష్టమైన యాంటి వైరల్ చికిత్స అనేది లేదన్నారు. వ్యాక్సిన్లు కూడా అభివృద్ధి చేయలేదన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం నొప్పి నివారణ మందులు, ఆక్సిజన్ థెరపీ వంటివి ఇస్తారన్నారు. వైరస్ తీవ్రతకు ఎక్కువగా చిన్న పిల్లలు, వృద్ధులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లో తగిన చికిత్స అందిస్తారని చెప్పారు. ప్రస్తుతం వైరస్ వ్యాప్తి తక్కువ స్థాయిలోనే ఉందని, ఇప్పటి వరకూ మన దేశంలో, రాష్ట్రంలో కేసులు నమోదు కాలేదని స్పష్టం చేశారు.

విద్యార్థులకు సృజనాత్మక బోధన

- పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థులకు నాణ్యమైన విద్యను సృజనాత్మకంగా బోధించాలని ఉపాధ్యాయులకు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు, జీవితం, నడవడిక, సత్ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో కెజిబివి ఉపాధ్యాయులకు జరుగుతున్న ఇండక్షన్ ట్రైనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివారం ఆయన పాల్గొని మాట్లాడారు. సమాజానికి మంచి భావితరాన్ని అందించాలంటే ఉపాధ్యాయ లోకం చేతిలోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు తరగతి గదికి వెళ్లేముందు బోధన ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. నిత్య విద్యార్థిలా రోజూ కొత్త విషయాన్ని నేర్చుకోవాలని తెలిపారు. కెజిబివిల్లోనే ఎక్కువకాలం బాలికలు గడుపుతారని, కాబట్టి వారిని టీచర్లే తల్లిదండ్రుల్లా కాపాడుకోవాలని కోరారు. ఆరోగ్యం, భద్రత గురించి విద్యార్థులు మనసు విప్పి మాట్లాడేలా స్నేహభావంతో మెలగాలన్నారు. సమగ్రశిక్షా డైరెక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. అమ్మలాంటి లాలన అందించాలని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనవిధంగా కెజిబివి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నామని అన్నారు. కెజిబివి విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యార్థులకు బోధనాపరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా టీచర్లను భర్తీ చేశామన్నారు. ఎఐ, సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ వంటి అంశాల్లో శిక్షణకు ప్రాధాన్యమిస్తున్నారని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో డైట్ ఛార్జీలు ప్రతి విద్యార్థికీ నెలకు రూ.1600 పెంచామన్నారు. కౌమార దశలో బాలికల కష్టసుఖాలను తెలుసుకొని వాటిని పరిష్కార దిశగా ప్రయత్నించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెజిబివి కార్యదర్శి డి దేవానందరెడ్డి, ఇగ్నస్ పెహల్ ప్రతినిధులు సురేంద్ర, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక సిపిఎం నేతలతో మాట్లాడుతున్న బివి రాఘవులు

బయ్యారెడ్డి మృతి తీరని లోటు

- నివాళులర్పించిన బివి రాఘవులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) నాయకులు జి బయ్యారెడ్డి మృతి రైతాంగ ఉద్యమానికి తీరని లోటని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు. రాఘవులు ఆదివారం కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ జిల్లాలోని బయ్యారెడ్డి ఇంటి వద్ద ఉన్న ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ చిక్కబల్లాపూర్ జిల్లాలోని మారుమూల గ్రామంలో పుట్టిన బయ్యారెడ్డి విద్యార్థి, కార్మిక, రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. రైతు సమస్యలపై నిర్వహించిన అనేక పోరాటాలకు నాయకత్వం వహించారని, రైతులకు నష్టం కలిగించే నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన 'చలో ఢిల్లీ' సందర్భంగా రైతులను ఏకం చేయడంలో బయ్యారెడ్డి కీలపాత్ర పోషించారని అన్నారు. అనుభవజ్ఞుడు, దూరదృష్టి కలిగిన రైతు నాయకుడ్ని కోల్పోవడం వామపక్ష పోరాటాలకు తీరని లోటు అని అన్నారు. ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజుకృష్ణన్, కర్ణాటక రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్, చిత్తూరు జిల్లా సిపిఎం జిల్లా కన్వీనర్ వాడ గంగరాజు తదితరులు నివాళి అర్పించి బయ్యారెడ్డి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సినిమా టిక్కెట్ల ధర పెంపును ఖండించిన సిపిఐ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సినిమా టిక్కెట్ల ధరలను పెంచుతూ, బెనిఫిట్ షోలకు అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటాన్ని సిపిఐ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆదివారం ప్రకటన విడుదల చేశారు. సంక్రాంతి పండగ సమయంలో రాష్ట్రంలో గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్ సినిమాలకు టిక్కెట్ల ధరలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, రాత్రి ఒంటిగంట బెనిఫిట్ షో టిక్కెట్ ధర రూ.600, మల్టీప్లెక్స్ టిక్కెట్‌కు అదనంగా రూ.175, సింగిల్ స్క్రీన్స్‌లో టిక్కెట్‌కు అదనంగా రూ.135 పెంచిందన్నారు. సినిమా టిక్కెట్ ధరల పెంపుపై గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ వ్యాఖ్యలను తప్పుపడుతున్నట్లు తెలిపారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులకు మద్దతు ధరలు కల్పించడంలో మెతక వైఖరి అవలంబించే పాలకులు కోటీశ్వరులైన నిర్మాతలకు మేలు చేకూర్చడాన్ని తప్పుబట్టారు. తెలంగాణ తరహాలో రాష్ట్రంలోనూ సినిమా టిక్కెట్ల ధరలు పెంపు, బెనిఫిట్ షోల యోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

విజయవంతంగా నాటిక పోటీలు

తంగిరాల వెంకట సుబ్బారావుకు ప్రతిభా మూర్తి జీవితకాల పురస్కారం

కథా నాటిక పోటీలలో అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి 'విడాకులు కావాలి' నాటిక ప్రదర్శన అనంతరం సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ

అజో-విభో-కందాళం ఫౌండేషన్, జాషువా సాంస్కృతిక వేదిక విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన విశిష్ట పురస్కారాలు, సాహితీ సాంస్కృతిక సదస్సులు, కథా నాటిక పోటీలు నాలుగో రోజు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ప్రతిభా మూర్తి జీవితకాల సాధన పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త తంగిరాల వెంకటసుబ్బారావుకు ప్రదానం చేశారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలోని చుక్కపల్లి ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త, అవనిగడ్డ ఎమ్మెల్యే డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జ్ఞానపీఠ అవార్డు మాదిరిగానే తెలుగువారికి అజో-విభో-కందాళం ఫౌండేషన్ పురస్కారాన్ని ఇస్తోందని అన్నారు. తంగిరాల వెంకట సుబ్బారావు తెలుగు, కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సుమారు వంద పరిశోధనా పత్రాలను సమర్పించారని తెలిపారు. ఆయన పర్యవేక్షణలో 15 మందికి పిహెచ్‌డిలు, 25 మందికి ఎంఫిల్‌లు వచ్చాయన్నారు. అనేక కవితా సంపుటాలు, కథల పుస్తకాలు, సాహిత్య గ్రంథాలు ఆయన సంపాదకత్వంలో వెలువడ్డాయని తెలిపారు. బెజవాడ గోపాలరెడ్డి కవిత్రయ పురస్కారం, రెండుసార్లు రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రులు ఉగాది పురస్కారం అందించారని అన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన జాషువా సాంస్కృతిక వేదిక కార్యదర్శి గుండు నారాయణరావు మాట్లాడుతూ సాహిత్య రంగానికి తంగిరాల సేవలు అభినందనీయమన్నారు. హైదరాబాద్ కేంద్రీయ విద్యాలయ విశ్రాంత ఆచార్యులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మం మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో విశేష అనుభవం గడించిన ప్రముఖులను సాహితీవేత్తలను సినీ సాహితీ సాంస్కృతిక రంగాల ప్రముఖులను సత్కరించడం అభినందనీయమన్నారు. సాహితీవేత్త అల్లాప్రగడ శ్రీమన్నారాయణ మూర్తి మాట్లాడుతూ భాషలు అంతరించిపోతుండడం సంస్కృతి రంగాలకు ఆదరణ తగ్గిపోతున్న నేటి రోజుల్లో ఇలాంటి సాంస్కృతిక పరిరక్షణ కార్యక్రమాలు రెండు తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించడం గర్వకారణమన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రెంటాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తంగిరాల వెంకట సుబ్బారావు లాంటి ఉన్నతమైన వ్యక్తులను సత్కరించుకోవడం తెలుగు సాహితీ కళారంగానికి గర్వకారణమన్నారు. ప్రముఖ సినీ రచయిత బుర్రా సాయి మాధవ్ మాట్లాడుతూ సాహిత్య సాంస్కృతిక రంగాల్లో సృజనాత్మకత ఎంతైనా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. వాటి వైభవం కోసం కళా సాంస్కృతిక సంస్థలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీ కళా నాటక రంగ సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యానికీ గర్వకారణం ఆరుద్ర

- ప్రముఖ పాత్రికేయులు తెలకపల్లి రవి

పుస్తక మహోత్సవంలో మాట్లాడుతున్న తెలకపల్లి రవి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

తెలుగు సాహిత్యానికి.. తెలుగువారికి గర్వకారణమైన, చిరస్మరణీయమైన కవి ఆరుద్ర అని ప్రముఖ పాత్రికేయులు తెలకపల్లి రవి అన్నారు. 35వ విజయవాడ పుస్తక మహోత్సవంలో నాలుగో రోజు ఆదివారం రామోజీరావు సాహిత్యవేదికపై రెండో కార్యక్రమంగా ఆరుద్ర శతజయంతి సభ నిర్వహించారు. పాత్రికేయులు సత్యాజీ అధ్యక్షతన జరిగిన సభలో ప్రధాన వక్తగా తెలకపల్లి రవి మాట్లాడారు. పరిశోధనలోనూ, కృషిలోనూ, సృజనలోనూ సమగ్రతకూ, సాధికారితకూ చిరునామా ఆరుద్ర అని తెలిపారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా, సమగ్రాంధ్ర సాహిత్య చరిత్ర సృష్టికర్తగా ఆరుద్ర కృషిని ఆయన వివరించారు. తెలుగు సాహిత్యానికి, సినీ సాహిత్యానికి విజ్ఞాన సర్వస్వంగా ఆరుద్ర ఉండేవారని తెలిపారు. వేమన విశ్వవిద్యాలయం ఆచార్యులు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కాల ప్రవాహంలో మరుగుపడకుండా నిలబడే స్థాయి తెలుగు భాషకూ, సాహిత్యానికీ సేవ చేసిన కవి, రచయిత ఆరుద్ర అని అన్నారు. భాగవతుల సదాశివ శంకరశాస్త్రి అసలు పేరుగా గల ఆరుద్ర మొదట్లో 11 కలం పేర్లతో రచనలు చేశారన్నారు. విద్యార్థి దశ నుంచే అభ్యుదయ భావాలను నమ్మి ఆచరించారని తెలిపారు.

తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం
- విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు

తెలుగు భాషను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరమని, అది మన జాతి ఉనికినే ప్రశ్నార్థకం చేస్తుందని విశ్రాంత ఐపిఎస్ అధికారి ఎబి వెంకటేశ్వరరావు అన్నారు. విజయవాడ పుస్తక మహోత్సవంలో రామోజీరావు సాహిత్యవేదికపై మొదటి కార్యక్రమంగా పుస్తక మహోత్సవ సంఘం సంస్థాపక కోశాధికారి పిడికిడి రామకోటేశ్వరరావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 'పిడికిటి రామకోటేశ్వరరావు జ్ఞాపకాలు' పేరుతో ముద్రించిన పుస్తకాన్ని వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. పుస్తకం మొదటి ప్రతిని తానా పత్రిక సంపాదకులు కెసి.చేకూరి స్వీకరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తక ప్రచురణను ఒక సామాజిక బాధ్యతగా భావించి, చివరి వరకూ అలాగే నిర్వహించిన ఆదర్శవంతుడు రామకోటేశ్వరరావు అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన బెల్లపు బాబ్జీ మాట్లాడుతూ పుస్తకమహోత్సవానికీ కోటేశ్వరరావుకు ఉన్న అనుబంధాన్ని వివరించారు. పుస్తక మహోత్సవ సంఘం పూర్వ అధ్యక్షులు డి.అశోక్ కుమార్ మాట్లాడుతూ.. నిరాడంబరంగా, మృదుభాషిగా, వినయశీలిగా ఉండటం అనే లక్షణాలు కోటేశ్వరరావును చూసి నేర్చుకున్నానన్నారు. కోటేశ్వరరావు అల్లుడు తానా పూర్వ అధ్యక్షులు కోమటి జయరాం, సతీష్ వేమన మాట్లాడుతూ పుస్తక మహోత్సవానికి తానా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. రామచంద్ర మిషన్ ప్రతినిధి ఝాన్సీ రామకోటేశ్వరరావు ఆధ్యాత్మిక పార్శ్వాన్ని ప్రేక్షకులకు పరిచయం చేశారు.

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400 013.
బ్రాంచ్ చిరునామా : డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా.శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520 008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద) ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లాలేదా వారి చట్టబద్ద వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (టిసిహెచ్‌ఎఫ్ఎల్)**కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 23-01-2025న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు **23-01-2025న మ.2.00గం.లకు** విక్రయించబడుతుంది. బ్రాంచ్ చిరునామా: **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **22-01-2025న సా.5.00గం.ల** వరకు లేదా ముందుగా టిసిహెచ్‌ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది **"ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై"** జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెం మరియు బ్రాంచ్	రుణగ్రహీత(లు) /సహ-రుణ గ్రహీత(లు) / చట్టబద్ధ వారసులు / చట్టబద్ధ ప్రతినిధి / హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	30.12.2024 నాటికి బాకీపడిన మొత్తం
1.	TCHHL0870000100170462 & TCHIN0870000100172303	శ్రీ. మేడిది చంద్రశేఖర్ శ్రీమతి మేడిది ఫణి వెంకట సూర్య రమ	అగ్రిమెంట్ నెం. TCHHL0870000100170462 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ. 31,53,750/- మరియు అగ్రిమెంట్ నెం. TCHIN0870000100172303 క్రింద క్రింద మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ.2,01,431/- మరియు సరాసరి బకాయి రూ. 33,55,181/-	రూ. 34,11,000/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల పదకొండు వేలు మాత్రమే)	రూ. 3,41,100/- (రూపాయలు మూడులక్షల నలభైఒకవేల ఒక వంద మాత్రమే)	భౌతికంగా	అగ్రిమెంట్ నెం. TCHIN0870000100172303 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ. 2,45,081/- మరియు అగ్రిమెంట్ నెం. TCHHL0870000100170462 క్రింద మీరు చెల్లించాల్సిన బకాయిలు రూ.36,16,473/- మరియు సరాసరి బకాయి రూ.38,61,554/-

స్థిరాస్తి వివరణ : కాకినాడ మండలం, సర్పవరం ఎస్.ఆర్.ఓ, రమణయ్యపేట గ్రామం/ గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్.నెం. 263/1, డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ హైదరాబాద్‌తో ఎల్.పి.నెం. 75/2001, ప్లాట్ నెం.1116 కలిగిన ఆర్‌సిసి ఇల్లుతో పాటు 148 చదరపు గజాల ఖాళీ స్థలం విస్తీర్ణపు రెండు ఐటంల మొత్తం భాగం (సమీప డి.నెం. 4-415). **సరిహద్దులు: ఐటెం నెం.1: 22.36 చ.గ.ల లేన్ మార్గం- తూర్పు:** 23అ.ల-ప్లాట్ నెం. 1117 సైట్, **దక్షిణం:** 8.9 అ.ల రోడ్డు, **పడమర:** 23 అ.ల డి.శ్రీనివాసరాజు ఆస్తి గోడ, **ఉత్తరం:** 8.9అ.ల మిగిలిన స్థలం మరియు డిపాజిటర్‌కు చెందిన బిల్డింగ్.
ఐటెం నెం-2: 125.58 చ.గ.ల ఆర్‌సిసి ఇల్లు- తూర్పు: 34 అ.ల-ప్లాట్ నెం. 1117 సైట్, **దక్షిణం:** 24అ.ల డి శ్రీనివాసరాజు కొంత విస్తీర్ణం మరియు డిపాజిటర్ కొంత విస్తీర్ణం, **పడమర:** 34 అ.ల- ప్లాట్ నెం. 1115 సైట్, **ఉత్తరం:** 33 అ.ల-ప్లాట్ నెం. 1131 సైట్. పై సరిహద్దులలోపు 148 చ.గ.ల ఖాళీ స్థలం కలిగిన సైటు ఆర్‌సిసి ఇల్లు అన్ని ఈస్‌మెంట్ హక్కులతో పాటుగా.

వేలంలో, ప్రజలు తమ బిడ్(ల)ని వ్యక్తిగతంగా సమర్పించడానికి సాధారణంగా ఆహ్వానించబడతారు. ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి, ఈ విక్రయానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించకూడదు, అయితే, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా విక్రయించబడిన స్థిరాస్తిపై ఏదైనా ఆసక్తిని పొందడం, కొనుగోలు చేయడం లేదా పొందేందుకు ప్రయత్నించడం.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది:
గమనిక: ఇ-వేలం అనునది 23-01-2025న మ.2.00 గం.ల నుండి మ.3.00గం.ల మధ్య 5 నిమిషాల చొప్పున పరిమిత పొడిగింపుతో http://bankauctions.in/ **ద్వారా చేపట్టబడును.**
నియమ మరియు నిబంధనలు : 1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు వుంది, కాని ఈ ప్రకటనలో ఏవేని లోపాలు, తప్పులకు క్రింది సంతకందారు బాధ్యులు కారు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, సెక్యూర్డ్ క్రెడిటర్ నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3)** బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే)గా ఉంటుంది. **4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్ అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున బ్రాంచ్ చిరునామా వద్ద చెల్లుబడునట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టి/ఆర్టీజిఎస్/ ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయం మేరకు ఆఫర్‌ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి వారి నిర్ణయం మేరకు అమ్మకంనిలిపి వేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో 17-01-2025న ఉ.11.00 గం.ల నుండి సా.5.00గం.ల మధ్య స్థిరాస్తి తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము / బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవు దినమైనచో, 15వ రోజున తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటీ అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** ద్వారా జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారు ఆస్తికి అన్ని క్లెయిలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. ఆస్తిపన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారుస్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12)** ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణ విధానంకొరకు లేదా ఏవేని ఇతరవివరాలకు నిర్ణీత బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెసర్స్ 4 క్లోజర్, బ్లాక్ నెం.605 ఏ, 6వ అంతస్తు, మైత్రివనం కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్-500038, ఇమెయిల్ ఐడి: info@bankauctions.in లేదా మనిష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి: Manish.Bansal@tatacapital.com, అధీకృత అధికారి, మొబైల్ నెం:8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నలు పంపండి. **13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుచే డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: http://surl.li/lcgbrb లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15) దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి:** https://www.tatacapital.com/property-disposal.html
దయచేసి గమనించండి : ఈ ఆస్తి యొక్క అమ్మకం /వేలం కొరకు పేర్కొన్న వేలం పార్టనర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను **టిసిహెచ్‌ఎఫ్ఎల్** నియమించలేదు. ఈ విషయంలో అన్నిప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
తేది : 06-01-2025

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్